క్లుప్తంగా

టీడీపీ మేనిఫెస్టోకు విశ్వసనీయత లేదు



మాట్లాడుతున్న డీసీఎమ్మెస్ చైర్మన్ చలపతిరావు

కొడవలూరు : టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఫొటో లేదంటే దానికి విశ్వసనీయత లేదనే విషయం స్పష్టం అర్థమవుతున్నట్లు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తురాజుపాళెంలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో రూపొందించిన మేనిఫెస్టోలో ప్రధాని ఫొటో వద్దని బీజేపీ తిరస్కరించినట్లు పేర్కొన్నారు. కేసుల భయంతోనే బాబు బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రధాని మోదీ మొదలుకుని సామాన్య మానవుడి వరకు ఎవరూ నమ్మడం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోపైనే ప్రజల్లో పూర్తిస్థాయి విశ్వాసం ఉందన్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు పడుతున్న బాధలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందన్నారు. ఈనెల 13న చంద్రబాబును ప్రజలు ఇంటికి పంపనున్నారని పేర్కొన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయకులు ఎ.మోహనకృష్ణ, ఆర్.రాజేష్‌రెడ్డి, మోర్ల రమేష్, పి.రవి, కె.ప్రేమ్‌కుమార్, టి.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఒకరి డీబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బుధవారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో ఒక విద్యార్థి డీబారయ్యారని పరీక్షల నిర్వహణాధికారి మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదో, ఆరో సెమిస్టర్ పరీక్షలకు 5528 మందికి గానూ 4977 మంది హాజరయ్యారని చెప్పారు. నగరంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థి డీబారయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన నాలుగో సెమిస్టర్ పరీక్షకు 3577 మందికి గానూ 247 మంది గైర్హాజరయ్యారు.

మంత్రి కాకాణి పరామర్శ

పొదలకూరు : మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత కేతు సుదీర్‌రెడ్డి తల్లి గుండెపోటుతో మరణించడంతో బుధవారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. మంత్రి వెంట నాయకులు పామూరు లచ్చారెడ్డి, పలుకూరు పోలిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రసన్న ప్రచారం నేడు

ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడు, నాగరాజుతోపు, నిడిముసలి, ముదివర్తిపాళెం, జగదేవిపేట, లేబూరు, పున్నూరు గ్రామాల్లో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

సర్వేపల్లి అభివృద్ధికి నిరంతర కృషి

- మరోసారి ఆశీర్వదించండి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి కాకాణి

వెంకటాచలం : 'సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేశా.. మరోసారి ఆశీర్వదించండి' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోరారు. మండలంలోని ఈదగాలి, తాటిపర్తిపాళెం గ్రామాల్లో మంత్రి కాకాణి బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యువకులు అడుగడుగునా మంత్రికి ఘనస్వాగతం పలికారు. స్థానిక మహిళలు కర్పూర హారతులిచ్చి గజమాలతో సన్మానించి మరోసారి సర్వేపల్లికి నువ్వే ఎమ్మెల్యే కావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ దేశ చరిత్రలో అన్నివర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని కొనియాడారు. ప్రజలు చైతన్యవంతులై చంద్రబాబు పాలనకు జగనన్న పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించి ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. గత టీడీపీ పాలనలో ఎమ్మెల్యేగా గెలవకపోయినా మంత్రిగా వెలగబెట్టిన సోమిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశాడో ప్రజలకు తెలిపి, ఓట్లు అడగాలని తెలియజేశారు. గతంలో అధికారం అడ్డం పెట్టుకుని సోమిరెడ్డి అడ్డగోలుగా దోచుకున్నాడే తప్ప, ఏ రోజూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం పాటు పడలేదన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో ఎవరూ ఊహించని అభివృద్ధి పనులు చేశానని పేర్కొన్నారు. జగనన్న పాలనలో సర్వేపల్లిలో చేసిన అభివృద్ధి కళ్లకు కనపడుతుంటే సోమిరెడ్డి మాత్రం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తిరుగుతున్నాడని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో తాను గ్రామాల్లో తిరుగుతూ ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.3 కోట్ల విలువ చేసే నిత్యావసర సరుకులు ప్రజలకు సరఫరా చేసి అండగా నిలిచానని తెలియజేశారు. సోమిరెడ్డి మాత్రం కరోనాకు భయపడి పారిపోయినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుమ్మా మోహన్, డేగా శ్రీనివాసులు, గుమ్మా కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కాకాణికి పూలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ప్రజా సంక్షేమమే లక్ష్యం



ఎమ్మెల్యే ప్రసన్నకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న నరసాపురం గ్రామస్తులు

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట : ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆయన వినూత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాముడుపాళెం, కొమరిక, సోమరాజుపల్లి, నరసాపురం, కొరుటూరు గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలన పలు రాష్ట్రాల్లోని సీఎంలకు ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. రాముడుపాళెం పంచాయతీ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.8.90 కోట్ల నగదు లబ్ధిదారులకు అందినట్లు తెలిపారు. కొమరిక పంచాయతీ పరిధిలో డీబీటీ ద్వారా రూ.15.52 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.5.12 కోట్లు అందాయన్నారు. రూ.5.60 కోట్లతో రావూరు నుంచి గంగపట్నం వయా కొమరిక మీదుగా రోడ్డు వేయించినట్లు తెలియజేశారు. నరసాపురంలో డీబీటీ ద్వారా రూ.10.31 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.4.16 కోట్లు అందాయని, సోమరాజుపల్లి పంచాయతీలో డీబీటీ ద్వారా రూ.7.62 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.3.08 కోట్లు అందాయని, కొరుటూరు పంచాయతీ పరిధిలో డీబీటీ ద్వారా రూ.15.78 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.5.82 కోట్లు అందినట్లు పేర్కొన్నారు. వీటిని పారదర్శకంగా లబ్ధిదారులకు చేరవేసినట్లు తెలియజేశారు. ఇంత మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు ఓటుతో మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. తొలుత స్థానికులు ఎమ్మెల్యే ప్రసన్నకు ఘన స్వాగతం పలికారు. కొరుటూరు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ భారతి దంపతుల చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంధళ్ల శంకరయ్య, ఇందుకూరుపేట కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గునుపాటి సురేష్‌రెడ్డి, పార్టీ నేతలు మావులూరు శ్రీధర్‌రెడ్డి, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు శివకుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సీతారామిరెడ్డి, జలీల్, వెంకటేశ్వర్లు, పామంజి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి జన్మనక్షత్రం శ్రవణానక్షత్రం సందర్భంగా బుధవారం ఉదయం శ్రీనివాసుని కల్యాణం కమనీయంగా జరిగింది. ఉభయకర్తలుగా గువ్వల ప్రసాద్–ఉషారాణి వ్యవహరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహిళలు విశేషంగా తరలివచ్చారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

వైభవంగా..

స్థానిక అయ్యప్పనగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వెంకటేశ్వరుని కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

పార్లపల్లిలో టీడీపీకి గట్టిదెబ్బ



వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- మాజీ సర్పంచ్ వర్గం వైఎస్సార్‌సీపీలో చేరిక

పొదలకూరు : మండలంలోని పార్లపల్లి మాజీ సర్పంచ్ కాకులూరు శ్రీనివాసులు సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ మంగళవారం రాత్రి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. దీంతో ఆ గ్రామంలో టీడీపీకి గట్టిదెబ్బ తగిలింది.
ఈ మేరకు మంత్రి పార్లపల్లికి వెళ్లి మాజీ సర్పంచ్ వర్గాన్ని వైఎస్సార్‌సీపీలో చేర్చుకున్నారు. శ్రీనివాసులు కుమారులు పాపయ్య, సురేష్ కూడా వైఎస్సార్‌సీపీలో చేరడంతో మంత్రి వారి అనుచరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ శ్రీనివాసులు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నీలి పెంచలయ్య, నువ్వుల మంజుల, ఎం.శ్రీనివాసులురెడ్డి, వెన్నపూస శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

పొదలకూరు : కార్మిక దినోత్సవాన్ని బుధవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మేడే వేడుకలను సీఐటీయూ నాయకులు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా నాయకుడు పెంచలనర్సయ్య మాట్లాడుతూ కార్మికులు ఎనిమిది గంటల పని కోసం చికాగో నగరంలో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్నట్లు తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో ఆటో స్టాండ్ వద్ద కూడా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బోలా మనోహర్, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి, లత, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, మురళి, అంకయ్య, తిరుపాలు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మత్స్య కళాశాలలో..

ముత్తుకూరు : పట్టణంలోని మత్స్య కళాశాలలో కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ డి.రవీంద్రకుమార్ రెడ్డి, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.బాలసుబ్రహ్మణియన్, కార్మిక నాయకులు బూదురు కృష్ణమోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

మనుబోలు : తమ హక్కుల సాధన కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు అల్లూరు రమేష్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్‌లకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వామపక్ష, ఆటో యూనియన్ కార్యకర్తలు వైఎస్సార్ సర్కిల్ నుంచి మనుబోలు అంబేడ్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సీపీఎం, సీఐటీయూ, ఆటో యూనియన్ నాయకులు బీసీ భాస్కర్, రమేష్, దేవదానం, ఆదిశేషయ్య, శివయ్య, ఖాదర్‌బాషా, వెంటేశ్వర్లు, చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మేడేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వంకమరాజు పాల్గొన్నారు. సీపీఎం కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. పార్క్, బస్టాండ్ సెంటర్లలో సీఐటీయూ జెండాలను మండల కార్యదర్శి మల్లికార్జున ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ముత్తుకూరు : కళాశాలలో కేక్ కట్ చేస్తున్న సిబ్బంది



మనుబోలు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్మిక నేతలు



బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో..

ప్రజారంజక పాలనకు పట్టం కట్టాలి



ఇందుకూరుపేట : ఎన్నికల ప్రచారంలో గీతారెడ్డి

కోవూరు : రానున్న ఎన్నికల్లో ప్రజారంజక పాలనకు ప్రజలు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ కోవూరు యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేగూరు పంచాయతీ పరిధిలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఐదేళ్లలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, కోవూరు అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాహిన్‌రెడ్డి, డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గున్నం జనార్దన్, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీటీసీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

ఇందుకూరుపేట : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, కోడలు పూజారెడ్డి కోరారు. మండలంలోని మైపాడులో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి మేనిఫెస్టో పత్రాన్ని అందజేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగం వెంకయ్య, పార్టీ నేతలు గజ్జల లింగారెడ్డి, దేవరపల్లి పరంధామిరెడ్డి పాల్గొన్నారు.



కోవూరు : వృద్ధురాలితో మాట్లాడుతున్న రజత్‌కుమార్‌రెడ్డి

నాలుగో వార్డులో..

బుచ్చిరెడ్డిపాళెం : పట్టణంలోని నాలుగో వార్డులో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోడూరు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గడప గడపకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రవళిక, ప్రసాద్‌యాదవ్, చలపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో..

వెంకటాచలం : మండలంలోని సర్వేపల్లి గ్రామంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణపట్నంలో..

ముత్తుకూరు : మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తన తండ్రిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట ఎంపీపీ గండవరం సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

రమణారెడ్డి నగర్‌లో..

పొదలకూరు : పట్టణంలోని కాకాణి రమణారెడ్డి నగర్‌లో బుధవారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బంధువులు దేవిరెడ్డి రాఘవరెడ్డి, వాకాటి ద్వారకానాథ్‌రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలో మంత్రి కాకాణి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వార్డుసభ్యులు అంజాద్, భాస్కర్, నాయకులు భారతమ్మ, ఆనంద్‌రావు, దయాకర్‌రెడ్డి, కె.చలపతి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఇంటింటి ప్రచారం

పట్టణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆర్యవైశ్యులు వైఎస్సార్‌సీపీ విజయం కోసం కృషి చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాల్సిందిగా బుధవారం కరపత్రాలను అందజేశారు. ఆర్యవైశ్యుల కోసం జగన్ ప్రభుత్వం పాటు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదూరు వెంకటసుబ్బయ్య, ఆకులూరు హేమంత్, అమరా భగవాన్, మిర్యాల వంశీ, ఎ.చంద్రశేఖర్, కాకుమాని సుధీర్, ఆదూరు సతీష్, తన్నీరు సాయిచంద్, ఆకులూరు నారాయణ, తన్నీరు సుందరరాజా, మోహన్‌రావు, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని ఆశీర్వదించండి

మనుబోలు : సర్వేపల్లి శాసనసభ్యుడిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మనుబోలు, పిడూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ ఇంటి పెద్ద బిడ్డలా సేవలందించాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, ఎస్డీ రఫీ, చలగల దయాకర్, చల్లా నవకోటి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్, పార్థు, గిరి తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డిపాళెంలో..

తోటపల్లిగూడూరు : మండలంలోని పాపిరెడ్డిపాళెం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నేతలు దువ్వూరు శివకుమార్‌రెడ్డి, తిరవళ్లూరు ఈశ్వరయ్య బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు దువ్వూరు నారాయణరెడ్డి, వేమారెడ్డి ప్రసాద్‌రెడ్డి, దద్దోలు వెంకటసుబ్బయ్య, తిరవళ్లూరు వెంకటేశ్వర్లు, రాధయ్య, లక్ష్మణ్, వెంకటరమణయ్య, ధర్మయ్య, మోహన్ పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం : నాలుగో వార్డులో..



వెంకటాచలం : సర్వేపల్లి గ్రామంలో..



తోటపల్లిగూడూరు : పాపిరెడ్డిపాళెం పంచాయతీలో..



ముత్తుకూరు : ఇంటింటి ప్రచారం చేస్తున్న పూజిత



పొదలకూరు : కాకాణి నగర్‌లో..



పొదలకూరు : రామమందిరం వీధిలో..



మనుబోలులో ప్రచారం చేస్తున్న నాయకులు



మనుబోలు : పిడూరులో..